తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల  కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
31 మార్చి 2025
పేజీలు : 8
Follow :

# రాష్ట్రపతి పదవి చేపట్టిన గొప్ప విద్యావేత్త రాధాకృష్ణన్

**◆ ఎమ్మెల్యే విజయ రమణారావు ◆ చలివేంద్రం ప్రారంభం**



**పెద్దపల్లి,మార్చి 30(జనంసాక్షి) :**
ఉపాద్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి పదవీ బాధ్యతలు చేపట్టిన గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమర్ నగర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహన్ని ఆదివారం ఎమ్మెల్యే విజయ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ సర్వేపల్లి రాధా కృష్ణన్ దేశంలో అనేక యూనివర్సిటీలలో వైస్ ఛాన్సలర్ గా పని చేసి స్వాతంత్ర్యం అనంతరం అనేక విద్యా సంస్కరణలు తీసుకొచ్చిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. అయన పుట్టినరోజున దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నారని అలాంటి మహానుభావుని విగ్రహాన్ని పెద్దపల్లిలో ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లిలో నివాసం ఉంటున్న ఉపాద్యాయులందరు ఐక్యంగా పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని చేయడం ఆహ్వానించదగిన విషయమని కితాబునిచ్చారు. అలాగే సామజిక సేవలో భాగంగా అయ్యప్ప చౌరస్తాలో పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ ఆధ్వర్యంలో మానస గంగోత్రి వాటర్ ప్లాంట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వేగోళం సత్యనారాయణగౌడ్, మండల విద్యాధికారి సురేందర్ కుమార్, డిసిఈబి సెక్రటరీ హనుమంతు, మూల రాంరెడ్డి, చాట్ల ఆగయ్య, కార్యవర్గ సభ్యులు కేతిపెల్లి మహేందర్ రెడ్డి, తాండవరం రామస్వామి, కర్రె ప్రవీణ్, ఆలుగం కనకయ్య, కట్కూరి కిషన్ రెడ్డి, సంధి సంపత్ రెడ్డి, కర్నె రాజు, మెతుకు తిరుపతి, మునగంటి ఫణిందర్, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అంబేడ్కర్ విగ్రహాలు తొలగిస్తే సహించం..

**కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న కార్పొరేషన్ అధికారులు..**

**గోదావరిఖని, జనంసాక్షి:**
రామగుండం నియోజకవర్గ పరిధిలో కుల వివక్షత కుట్రపూరితంగా మున్సిపల్ అధికారులు దళితుల దేవుడు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను తొలగించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ ఆరోపించారు. పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం గోదావరిఖని పట్టణంలో, పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు, అనంతరం మాట్లాడారు. కొంతమంది మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కుల వివక్ష కుట్రపూరితంగా దళిత వ్యతిరేకులుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, కో కన్వీనర్ పంజా అశోక్, జిల్లా కో-కన్వీనర్ పోగుల రంగయ్య, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సమ్మయ్య, ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరం రామస్వామి, ఎక్కిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## హిందూవాహిని ప్రధాన చౌరస్తాలో పచ్చడి పంపిణీ..

**గోదావరిఖని, జనంసాక్షి:**
హిందూవాహిని ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రధాన గోదావరిఖని చౌరసా లో ఆదివారం పచ్చడి పంపిణీ చేశారు. హిందూ వాహిని జిల్లా సంయోజాక్ రాగం శ్రీధర్ వారి చేతుల మీదుగా ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలు మందపల్లి ప్రశాంత్, ఓర్స్ రమేష్, నరేష్, మిన్ను, ఆదర్శ్, లడ్డు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు బాలరాజు ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి:**
స్థానిక ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి బాలరాజు ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకొని పచ్చడి, బచ్చాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్, ఆయన సతీమణి మనాలిఠాకూర్ హాజరై ఉగాది పచ్చడి, బచ్చాలను అందించారు. అనంతరం దీటి బాలరాజు ఆత్మీయ సోదరులు కొంకటి పోషం జ్ఞాపకార్థం ప్రధాన చౌరస్తాలో చలివేంద్రాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# నిరుపేద కుటుంబాలకు సన్నబియ్యం

**రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్..**



**గోదావరిఖని, జనంసాక్షి:**
నిరుపేద కుటుంబాలకు సన్నబియ్యం అందిస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఆదివారం 43వ డివిజన్‌లో ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముం దు మాటిచ్చామని, అమలు చేస్తున్నామని ఎక్కడ తగ్గేదే లేదని ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పథకాన్ని ఏర్పాటు చేసి మూడు కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇదే క్రమంలో రామగుండం కార్పొరేషన్ లో గతంలో ఉన్న 89 వేల కింటాళ్ల సన్నబియ్యం పంపిణీతో పాటు మరో పదివేల కొత్తరేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించడంతో పాటు కొత్త రేషన్ కార్డులను ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మార్వో కుమార స్వామి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతి నిధులు, నాయకులు ఉన్నారు.

## ఏఐసీడబ్ల్యుఎఫ్ జాతీయ మహాసభలు విజయవంతంగా ముగిశాయి

**రాష్ట్ర ప్రధానకార్యదర్శి మంద నరసింహారావు..**

**గోదావరిఖని, జనంసాక్షి:**
ఆలిండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ 11వ జాతీయ మహాసభలు విజయవంతంగా ముగిశాయని, దేశవ్యాప్తంగా బొగ్గగనుల కార్మికులు కేంద్ర ప్రభుత్వ విధానాలతో నష్టపోతున్నారు. కోల్ ఇండియాలో అమలు చేస్తున్న అగ్రిమెంట్లను సింగరేణిలో అమలు చేయకపోవడం.. సింగరేణిలో దీర్ఘకాలికంగా పెండింగ్ సమస్యలపై చర్చించామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మంద నరసింహారావు మాట్లాడారు. భవిష్యత్తులో బొగ్గు సంస్థల పరిరక్షణతో పాటు కార్మికుల పలు సమస్యలపై చేయబోయే ఆందోళనలకు పలు తీర్మానాలు చేశామన్నారు. సింగరేణి నుండి ఉపాధ్యక్షులుగా తుమ్మల రాజారెడ్డి, కార్యదర్శులుగా మంద నరసింహారావు, అల్లి రాజేందర్లతో పాటు వర్కింగ్ కమిటీ సభ్యులుగా మెండే శ్రీనివాస్, మేదరి సారయ్య, విజయగిరి శ్రీనివాస్, కంపేటి రాజయ్య, కుంట ప్రవీణ్, వెంగళ శ్రీనివాస్, వేణుగోపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మాహసభల్లో అర్‌జీ-1 బ్రాంచ్ నుండి మేదరి సారయ్య, ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, అన్నబోయిన శంకరన్న, వంగల శివ రాంరెడ్డి, అజయ్‌కుమార్, సభ్యులు ప్రతినిధులుగా పాల్గొన్నారు.

## జీఎం కాలనీలో మోడీ మన్ కి బాత్ వీక్షన..

**గోదావరిఖని, జనంసాక్షి:**
స్థానిక జీఎం కాలనీలో ప్రధాని నరేంద్రమోడీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని ఆదివారం వీక్షించారు. బీజేపీ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. మండల అధ్యక్షుడు గుండ బోయిన భూమయ్య ఇంటి ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి అతిధిగా బీజేపీ నాయకురాలు కందుల సంధ్యరాణి హాజరు కాగా, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేష్, ఉపేందర్, విశ్వనాథ్, శ్రీనాథ్, సురేష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ సీతారామచంద్ర స్వామికి మకర తోరణం బహూకరణ

**సుల్తానాబాద్,మార్చి 30(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ పెరిక గిద్దె హనుమాన్ ఆలయంలోని శ్రీ సీతారామచంద్రస్వామి కి ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణానికి చెందిన సామల రాకేష్, మౌనిక దంపతులు మకర తోరణాన్ని బహుకరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ మకర తోరణాన్ని స్వామివారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అభిలాష్ ,ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆకుల రామేశ్వర రెడ్డి ,డైరెక్టర్ పోచన్న తో పాటు సామల హరికృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ రావు పల్లి గ్రామంలో నూతన ఉగాది పంచాంగ శ్రవణం



**సుల్తానాబాద్,మార్చి 30(జనంసాక్షి) :**
మండలంలోని నారాయణరావుపల్లి గ్రామంలో గల శ్రీ ఆంజనేయ దేవాలయంలో ఆదివారం మాజీ సర్పంచ్ మొల్గూరి వెంకటలక్ష్మి అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో,గ్రామ ప్రజలకు నూతన ఉగాది పంచాంగ శ్రవణం జరిగింది. వేద పండితులుసుమన్ పంచాంగ శ్రవణం పాటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ మాజీ సర్పంచ్ మొలుగూరి వెంకటలక్ష్మి అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

## కొదురుపాకలో నూతన శ్రావణ పంచాంగం

**సుల్తానాబాద్,మార్చి 30(జనంసాక్షి) :**



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని కొదురుపాక లో నూతన సంవత్సర ఉగాది నామ పంచాంగ శ్రావణ కార్యక్రమాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలాజీ రావు తో పాటు రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు మిట్టపల్లి ప్రవీణ్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ వద్ద చలివేంద్రం ఏర్పాటు



**సుల్తానాబాద్,మార్చి 30(జనంసాక్షి) :**
వేసవిలో గ్రామీణ ప్రాంతాల నుండి సుల్తానాబాద్ సంతకు విచ్చేసిన ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ ఆధ్వర్యంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. సోమవారం వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలు పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## మాజీ మంత్రి కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పిటిసి

**నాగిరెడ్డిపేట్,మార్చి 30 (జనం సాక్షి)**
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను హైదరాబాదులోని తెలంగాణ భవన్లో నాగిరెడ్డిపేట్ మండల మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు,గాంధారి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రావు ఉన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిద్దాం

✧ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు
✧ ఘనంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

**పెద్దపల్లి,మార్చి 30(జనంసాక్షి) :**



వారసత్వంగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిద్దామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. శ్రీ విశ్వవాసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి జండా చౌరస్తాలో ఆదివారం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయ రమణా రావు ప్రారంభించి ఉగాది పచ్చడి చేతుల మీదుగా ప్రజలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలుగు నామ నూతన సంవత్సరం ఉగాదితోనే ప్రారంభమవుతుందని చెప్పారు. ఉగాది విశిష్టతను ఈసందర్భంగా వివరించారు. సంస్కృతి పరిరక్షణ కోసం కార్యక్రమం ఏర్పాటు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజయ్య ఎల్.రాజయ్య, సంఘం నాయకులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు అమిరిశెట్టి రామస్వామి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి, మాజీ జడ్పీటిసి బండారి రామ్మూర్తి, నూగిల్ల మల్లయ్య, తోట శంకర్, పూదరి మహేందర్, మాజీ కౌన్సిలర్లు, సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

**పెద్దపల్లి,మార్చి 30(జనంసాక్షి) :**
శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని తెలుగు నూతన సంవత్సర సందర్భంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేద పండితులతో నూతన పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.పంచాంగ శ్రవణ కార్యక్రమంలో అర్చకులు నూతన పంచాంగాన్ని పటించి పలు రాశుల ప్రభావాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు ఉగాది పచ్చడిని మరియు ఉగాది పండుగ ప్రత్యేకమైన బక్షాలను వితరణ చేసి నియోజకవర్గ ప్రజలందరినీ ఉగాది పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు,కొండపాక శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.




## పద్మనాయక యువజన సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం ఎన్నిక

**రాయికల్ మార్చి 30 (జనంసాక్షి):**



రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో పద్మనాయక యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది. పద్మనాయక యువజన సంఘం అధ్యక్షుడిగా బొజ్జ శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శిగా కొండ పలుకుల రాజు రావు, ఉపాధ్యక్షులుగా కట్ట రవీందర్ రావు, సంయుక్త కార్యదర్శిగా మిట్టపల్లి అజిత్ రావు, ప్రచార కార్యదర్శిగా, పునుగోటి గంగారావు, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉగాది ఉత్సవాల వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 30 (జనంసాక్షి)**
ఉగాది పర్వదిన సందర్భంగా కామారెడ్డి జిల్లా కామారెడ్డి పట్టణం తో పాటు వివిద గ్రామాలలో ఎడ్ల బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఊరేగింపులో భాగంగా కామారెడ్డి పట్టణంలో ముస్తాబై బైలెల్లిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి ఎడ్ల బండి.

## 'కృష్ణవేణి' విద్యాసంస్థల్లో ఉగాది వేడుకలు..

గోదావరిఖని, జనంసాక్షి:
స్థానిక కృష్ణవేణి విద్యాసంస్థలలో ఉగాది పండుగను పురస్కరించుకొని అడ్డగుంటపల్లిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంజుల-శ్రీనివాస్‌రెడ్డి విచ్చేసి ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగని..తెలుగు సంవత్సరం నుంచే ప్రారంభమవుతుందన్నారు. చైత్ర శుద్ధ పాడ్యమి వచ్చే ఈ పర్వదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ నూతన సంవత్సరంలో గ్రహశాంతులు లాంటివి జరిపించుకొని సుఖంగా ఉండేందుకు పంచంగ శ్రవణాన్ని చేస్తారని పేర్కొన్నారు. విశ్వ వసు నామ సంవత్సరానికి స్వాగతం పలకనున్న నేపథ్యంలో ఉగాది విశిష్టత, చరిత్ర గురించి విద్యార్థులకు తెలిపారు. చివరగా ఉపాధ్యాయ బృందం ఉగాది పచ్చడి తయారు చేశారు. ఉగాది పచ్చడిని ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం



**చొప్పదండి, మార్చి 30 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం దేశంలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజలు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రేషన్ షాపులలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజలు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డు బియ్యం ఎక్కువ శాతం లబ్ధిదారుల నుండి పక్కదారి పడుతుండటంతో పాటు పేదలకు సన్నం బియ్యంతో కడుపు నింపాలనే మంచి ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమండ్ల గంగయ్య మునిగాల సుధాకర్ గుర్రం రాజేందర్రెడ్డి మా ఊరం రాములు పురం రాజేశం కళ్లెం రవీందర్ రెడ్డి, నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు



**చొప్పదండి ,మార్చి 30 (జనంసాక్షి) :** చొప్పదండి మండలంలో ప్రజలు ఆదివారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తెలుగు నూతన విశ్వాసునామ సంవత్సరంను పురస్కరించుకొని ప్రజలు ఉదయాన్నే లేచి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాల్లో అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాంగ శ్రవణంను ప్రజలు శ్రద్ధగా విని ఈ నూతన సంవత్సరంలో తమ రాశి ఫలాలు ఏ విధంగా ఉన్నాయో అర్చకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. చొప్పదండి ఎమ్మెల్యే కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సింహాచలం ప్రభాకర్ శర్మ సమక్షంలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఉగాది పచ్చడి తయారీ



**కామారెడ్డి జిల్లాప్రతినిధి,మార్చి30(జనంసాక్షి)** పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా షడ్రుచుల ఉగాది పచ్చడి తయారుచేసి, అందరూ కూడా ఆనందముగా ఉండాలని, మంచి చెడులను ఆస్వాదించి జీవితములో మెరుగుపడాలని, ప్రజలందరికీ చట్ట ప్రకారముగా సేవలు అందించాలని కోరుకుంటూ, తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగను జరుపుకుని, పచ్చడిని సేవించారు. మరొక్కసారి అందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు వివిధ విభాగాల పోలీసులు పాల్గొన్నారు.

# రామాలయంలో పంచాంగం



**గంభీరావుపేట, మార్చి 30 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని రామాలయంలో ఆదివారం రోజు ఆలయ చైర్మన్ నరసయ్య గౌడ్, ఆధ్వర్యంలో నూతన పంచాంగం నిర్వహించారు. ఊరు పురోహితుడు రాజు పంతులు, విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది, శుభాకాంక్షలు తెలుపు, ప్రజలందరూ బాగుండాలని, రాశి ఫలాలు వెల్లడించాడు, ఈ సంవత్సరం వర్షాలు ఏ విధంగా పడతాయని, కార్తుల పరంగా వివరించడం జరిగింది, ఏప్రిల్ ఆరో తారీకు శ్రీరామనవమి జరుపుతామని చెప్పారు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో మండల కు సంబంధించిన రైతులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మా అనాధ వృద్ధులతో ఉగాది సంబురం

- ఉగాది పచ్చడి పంపిణీ చేసిన ఆత్మీయ బృందం
- వృద్ధురాలికి పచ్చడి తాగిపిస్తున్న నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్



**గంభీరావుపేట మార్చి (30 జనంసాక్షి):** తెలుగు సంవత్సరాది విశ్వసనామ నూతన సంవత్సరం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ,మా అనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వృద్ధాశ్రమ ఆత్మీయ బృందంతో కలిసి నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ ఉగాది వేడుకలను, ఆనంద ఉత్సహాల మధ్య జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ ఆశ్రమ ఆత్మీయ బృందం వృద్ధులందరికీ గౌరవంతో పచ్చడిని తోసులను పంపిణీ చేసి వారి కి ఆ భగవంతుడు ఆరోగ్యాన్ని శాంతిని ప్రశాంతతను కలిగించాలని వేడుకుని వారితో ఉగాది పచ్చడిని సేవించి పండగ ఆనందాన్ని పంచిపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ వృద్ధుల చివరి మజిలీలో వారికి కావలసిన ఆరోగ్యాన్ని ఆనందాన్ని శాంతిని వారికి కలిగించే బాధ్యత మన పైన ఉందని వృద్ధులు ఎన్నడూ కూడా అభాగ్యులుగా అనాధలుగా ఉండకూడదని ఈ విశ్వసనామ సంవత్సరం వృద్ధుల్లో ఆనందంతోపాటు ఆరోగ్యాన్ని తీసుకురావాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వృద్ధులందరికీ హృదయపూర్వక మైనటువంటి నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ ఆత్మీయ బృందం డాక్టర్ బొంగు మల్లేశం యాదవ్ ప్రముఖ శిల్పి చేపూరి సంతోష్ చారి తదితర మిత్రులు పాల్గొన్నారు.

# నిరుపేద ముస్లింలకు నిత్యవసర సరుకుల పంపిణీ





**గంభీరావుపేట మార్చి 30 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలో ,ఆదివారం సిద్దిపేట ఫౌండేషన్ వారు పేద ముస్లిం ప్రజలకు 100 నిత్యవసర కిట్లను ,పంపిణి చేయడం జరిగింది .ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి సిద్దిపేట ఫౌండేషన్ వారు పేద ముస్లిం ప్రజలకు కిట్ల పంపిణీ చేస్తున్నారని మరియు కిట్ల వలన పేద ముస్లిం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పవిత్ర రంజాన్ ,మాసంలో పేదల మొఖంలో సంతోషం చూడాలని లక్షయంతో ఇలా పేద కుటుంబాలకు ఆదుకుంటే ఎంతో పుణ్యం దొరుకుతదని తెలిపారు. అనంతరం గంభీరావుపేట ముస్లిం ప్రజల తరుపున సిద్దిపేట ఫౌండేషన్ చైర్మన్ సాదత్ ,నజీర్ కి, ప్రత్యేక ధన్యవాదాలు, తెలిపారు.ఈ సందర్భంగా జామే మస్జీద్ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహబూబ్ అలీ, మాట్లాడుతూ పవిత్ర రంజాన్మాసంలో పేద ప్రజలు నిత్య అవసర సరుకులు కొనలేని పరిస్థితుల్లో ఉంటే వారికీ రంజాన్ పండగ సమయంలో నిత్య అవసర సరుకుల సమస్యలు ఉండ కూడదని ఉద్దేశం తో సిద్ధిపేట వారు గంభీరావుపేట మండల కేంద్ర పేద ముస్లిం ప్రజలకు తమ కిట్ల ద్వారా ప్రతి సంవత్సరం పంపిణి చెయడం ఎంతో పుణ్య కార్యక్రమం అని సంతోష వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు సయ్యద్ ఆసిఫ్ అలీ సాదత్ పాల్గొన్నారు.

# అల్పజోలం పట్టివేత ముగ్గురి నిందితుల అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 30 (జనంసాక్షి) :** నిషేదిత అల్ప్రజో లమ్ కలిగి ఉన్న మరియు తయారీ, వ్యాపారం చేయుచున్న ముగ్గురు నిందితుల అరెస్టు మరియు రిమాండ్‌కు తరలించామని, నేరస్థుల నుండి స్వాధీన పరచుకున్న అల్ప్రజోలమ్ సరుకుల విలువ మూడు లక్షల 20 వేల రూపాయలు ఉంటుందని, యువత మాదకద్రవ్యాలు, గంజాయి మరియు అల్ప్రజోలమ్ వంటి నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కోరారు. ఈనెల 29 న నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐపి బిచ్కుంద తన సిబ్బంది తో కలసి మద్నూర్ గ్రామం లోని ఉదాతలవర్ సురేష్ గౌడ్ ఇంట్లో డిఎస్పి ఉత్తర్వుల ప్రకారం సోదాలు చేయగా ప్రభుత్వం చే నిషేధించబడిన మత్తు పదార్థం అయిన ఆల్ఫాజోమ్ 110 గ్రాములు లభించిందని. ఇట్టి ఆల్ఫాజోమ్ ను కల్లులో కలపగా ఎక్కువ మత్తు వస్తదని తెలిపినాడు. వెంటనే సురేష్ గౌడ్ ను అదుపులోకి తీసుకొని విచారించగా తాను ఇట్టి అల్ప్రజోలమ్ ను దినేష్ కుమార్ మొహంతి హైదరాబాద్ లోని నాచారంలో గల వ్యక్తి వద్ద కొనుగోలు చేసినానని తెలిపాడు. వెంటనే సురేష్ గౌడ్ తో సహ బిచ్కుంద యస్ఐ తన సిబ్బందితో కలసి హైదరాబాద్ లోని నాచారం వద్ద గల టెంపుల్ ఆర్గానిక్ ల్యాబ్ వద్దకు వెళ్ళినారు. అక్కడ దినేష్ ను అదుపులోకి తీసుకొని విచారించగ ఇట్టి నిషేదిత అల్ప్రజోలమ్ ను కృష్ణ వద్ద కొని కొంత లాభంతో ఇతరులకు అమ్ముతాను అని బొడ్డు కృష్ణ అనే వ్యక్తిని కూడా చూపించాడు. తాను కృష్ణ వద్ద కొనుగోలు చేసిన అల్ప్రజోలమ్ ను మద్నూర్ లోని సురేష్ గౌడ్ తో పాటు శ్రీనివాస్ గౌడ్ కు వివిద సందర్భాలలో అమ్మినట్లు తెలిపినాడు. తదుపరి బొడ్డు కృష్ణని అదుపు లోకి తీసుకొని విచారించగ నాచారం లోని టెంపుల్ ఆర్గానిక్ ల్యాబ్ నందు 8 రకాల ముడి సరకులను ఉపయోగించి ప్రభుత్వ నిషేధిత అల్ప్రజోలమ్ ను తయారు చేస్తానని చెప్పాడు. అదే విధంగా తాను తయారు చేసిన అల్ప్రజోలమ్‌ను దినేష్ అనే వ్యక్తికి తక్కవ దరకు అమ్మగా పెద్ద మొత్తంలో లాభంతో అతడు ఇతరులకు అమ్ముతాడు అని తెలిపినాడు. చట్టప్రకారం పంచుల సమక్షంలో అట్టి నిషేదిత అ ల్ఫ్రోజోమ్‌ను స్వాధీన పరచుకొని నేరస్తులపై ఇట్టి విషయంలో మద్నూర్ పోలీసు వారు నేరం సంఖ్య క్రైమ్ నెంబర్ 58/2025 U/s 8(c), 22(c), 29 ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగిందన్నారు.ఎ1 ఉథతల్వార్ ఎ2 దినేష్ కుమార్ మొహంతి, ఎ3 బొడ్డు కృష్ణ నిందితుల దగ్గర నుండి స్వాధీన పరుచుకున్నవి ఎ1 దగ్గర నుండి అల్ప్రజోలం 110 గ్రాములు మరియు ఒక మొబైలు ఫోన్ ఎ2 దగ్గర ఒక మొబైలు ఫోన్ ఎ3 దగ్గర నుండి అల్ప్రజోలం 153 గ్రాములు మరియు 4 మొబైలు ఫోనులు, 8 రకాల సరకులు ఎ-1 మరియు ఎ-3 లను అరెస్ట్ చేసి రిమాండ్ కొరకు కోర్టు ముందు హాజరుపర్చబడును అని తెలిపారు, ఎ-4 పరారీలో ఉన్న ఇంకోకరిని కూడా త్వరలో పట్టుకుంటామని . ఎస్పి ఆదేశాల మేరకు ఇట్టి కేసులో ముందస్తు సమాచార సేకరణ నుండి నేరస్తుల అరెస్టు మరియు వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువుల వరకు చాకచక్యంగా వ్యవహరించిన యస్ఐ సిఐ, డిఎస్పి మరియు సిబ్బందిని జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర అభినంధించి నారు. ఈ సందర్భంలో ఎస్పి కామారెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో నీషేదిత మత్తు పదార్థాలు కలిగి వున్న, సరఫరాచేసిన, అమ్మిన, వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

### పలు దేవాలయాలను

## దర్శించిన ప్రభుత్వ విప్



**కథలాపూర్,మార్చి 30, (జనంసాక్షి) :** జగిత్యాల జిల్లా కథలపూర్ మండలంలోని ఆదివారం రోజున తుర్తి గ్రామంలో హనుమాన్ జాతర, పెగ్గర్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి,సిరికొండ గ్రామంలోని మల్లన్న జాతర మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు మండలంలోని నాయకులకు విశ్వా వాసు నామ సంవత్సరంలో తెలంగాణలోని అందరూ బాగుండాలని స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయత నాగరాజు, ఎండి అజీమ్,దేవయ్య, మహేష్, చిన్నారెడ్డి, ముధం శేఖర్,నవీన్ వాకిట్ రాజారెడ్డి, సామి రెడ్డి పాల్గొన్నారు.

### కల్దుర్కి కుమ్మన్ పల్లిలలో వరి

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం




**బోధన్, మార్చి 30 (జనంసాక్షి) :** బోధన్ మండలం కల్దుర్కి సహకార సంఘం పరిధిలోని కల్దుర్కి, కుమ్మన్ పల్లి గ్రామాలలో ఆదివారం మరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గింజుపల్లి శరత్ టీపిసిసి డెలిగేట్ గంగాశంకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఏ గ్రేడు రకానికి 2320 రూపాయలు, సాధన రకానికి 2300 రూపాయలు అందిస్తుందని అందువల్ల రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వరికి 500 రూపాయల బోనస్ సైతం అందిస్తుందని అందువల్ల రైతులు దళారులకు తమ పంటను అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి శ్రీనివాస చారి, వైస్ చైర్మన్ రమేష్ పటేల్, నాయకులు గణపతి రెడ్డి, ప్రకాష్ పటేల్, మాధవ్ రావు, రాము, నరేందర్ రెడ్డి, రాజన్న, గ్రామ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



**పెద్ద కొడప్గల్ మార్చి 30 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని అంజనీ, శివాపూర్, పోచారం, బేగంపూర్, కాస్లాబాద్ గ్రామాలలో ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా అధ్య క్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకా ంతారావు ఆదేశాల మేరకు 40 కళ్యాణ లక్ష్మి చెక్కులు, ఒకటి షాదీ ముబారక్ చెక్కు, 9 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మళ్ళప్ప పటేల్, యూత్ అధ్యక్షులు శ్రీనివాస్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు ఉన్నారు.

### మున్నూరు కాపు సంఘ

## అధ్యక్షుడిగా ఇప్ప మహేష్



**రుద్రంగి మార్చి 30(జనంసాక్షి) :** రుద్రంగి మండల కేంద్రంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి మున్నూరు కాపు సంగం కార్యవర్గాన్ని ఆదివారం ,ఉగాది సందర్భంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఇప్ప మహేష్, ప్రధాన కార్యదర్శిగా చేలుకల తిరుపతి, గౌరవ అధ్యక్షుడిగా ఎర్రం నరసయ్య, కార్యవర్గ సభ్యులుగా సాన వెంకట్ రెడ్డి, ఎర్రం రాజన్న లు ఎన్నికైనట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంఘ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఉగాది పంచాంగ శ్రవణం

- ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, మార్చి 30 (జనంసాక్షి) :**కరీంనగర్ నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూజలు నిర్వహించిన అనంతరం వేద బ్రాహ్మణుడు రామ కృష్ణాచార్యులు పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు వారి వారి గోత్ర నామాలతో పంచాంగం చెప్పించుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... నూతన శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## శ్రీ సద్గురు సేవా సమాఖ్య ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**ఎడపల్లి, మార్చి 30 (జనంసాక్షి) :** ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో ఆదివారం ఉగాది పండుగను పురస్కరించుకొని శ్రీ సద్గురు సేవా సమాఖ్య ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ మేరకు నేడు ఉగాది పండుగను పురస్కరించుకొని ఉగాది పచ్చడిని ప్రతి ఒక్కరికి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత ఎండాకాలంలో శ్రీ సద్గురు సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం బాటసారులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి 13 సంవత్సరాల పాటు దిగ్విజయంగా కొనసాగిస్తున్న సమాఖ్య ప్రతినిధులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు ఆర్ జగన్, కొండ యాదయ్య, కొండ మహేష్, నరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్, ఐటి సాయిరెడ్డి, సా, సంతోష్ రెడ్డి, పి సాయిలు, అనీల్ రెడ్డి, పరిగే సుమన్, పెరిగే సాయిలు, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రతినిధులను సన్మానించారు.

### వట్టెంలలో సీసీ రహదారి

## నిర్మాణానికి భూమిపూజ



**వేములవాడ గ్రామీణం, మార్చి 30 (జనంసాక్షి):** వేములవాడ గ్రామీణ మండలం వట్టెంల గ్రామంలో బిజెపి నాయకులు సిసి రోడ్డు నిర్మాణానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ద్వారా ఐదు లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు వారు తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్, బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నందగిరి రాహుల్ గౌడ్, మంద రాజేందర్, బూత్ అధ్యక్షులు ముష్కం సంజీవ్, సింగరవేణి హరీష్, బాసరవేణి రమేష్, ఎగుర్ల చంద్రశేఖర్, పులి అంజి, వంశీ, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా విశ్వావసు నామ సంవత్సర వేడుకలు



**కరీంనగర్ బ్యూరో, మార్చి 30(జనంసాక్షి) :** తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు చాలా ప్రత్యేకత ఉన్నదని ఈ పండుగను చాలా శోభయమానంగా, వేడుకగా కుటుంబ సభ్యులతో జరుపుకోవడం ఒక గొప్ప సాంప్రదాయమని కాంగ్రెస్ నాయకులు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో గల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు భగవంతుని ప్రార్థించారు. ముఖ్యంగా వారు ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. గొప్ప విశిష్టత, ప్రత్యేకత కలిగినటువంటి ఈ పండుగ జీవితాల్లో నూతన వెలుగు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు



**రుద్రంగి, మార్చి 30 (జనంసాక్షి) :**రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో నూతన ఉగాది పంచాంగ శ్రవణాన్ని వేద పండితులు ప్రజలకు వివరించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ చైర్మన్ మాజీ జడ్పిటిసి గట్ల సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, లక్ష్మీ నరసింహ ఆలయ చైర్మన్ కోమిరే శంకర్, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి తోపాటు నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఊరు ఊరు వాడ వాడకు అంబేద్కర్‌కు జ్ఞానమాల

- ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజారత్నం



**యైటీంక్లయిన్ కాలనీ మార్చి 30 (జనంసాక్షి):** దళిత అనగారిన వర్గాలలో చైతన్యం తీసుకురావడానికి పూలే అంబేద్కర్ జ్ఞానమాల ఊరు వాడవాడకు తీసుకపోవాల్సిన అవసరం ఉందని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజా రత్నం అన్నారు, పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాజ్యాంగ మార్పు కోసం పాలకులు కుట్ర చేస్తున్నారన్నారు, పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంతో మరింత జ్ఞానాన్ని పెంపొందించుకొని అనగారిన వర్గాలకు అండగా ఉండాలన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, దళిత బహుజన వర్గాలకు ప్రభుత్వాలు కల్పించాలన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా-కో కన్వీనర్ ఆకునూరి బాలంకూస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్, ఆదినారాయణ, పోచయ్య, స్వామి, రాజ్ కుమార్, రామచందర్, రాజయ్య, స్వామి, రమేష్, ఆర్. రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్‌పన్ కిడ్స్ పాఠశాలలో ఉగాది సంబరాలు




**యైటీంక్లయిన్ కాలనీ మార్చి 30 (జనంసాక్షి) :** పట్టణములోని బచపన్ కిడ్స్ పాఠశాలలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది, రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దేవతల చిత్రపటాలకు పలు పూజలు చేసి, పచ్చడి తయారు చేశారు. ఈ సందర్భంగా ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం సుధారాణి ఉగాది పచ్చడిలోని షడ్రుచుల వలే జీవితంలో కూడా ఎదురయ్యే వివిధ సంఘటనలను ధైర్యంగా ఎదుర్కోని ముందుకు సాగాలని చక్కగా వివరించారు. విద్యార్థులు షడ్రుచుల సమ్మేలనమైన ఉగాది పచ్చడిని తయారు చేశారు. చేదు, పులుపు, తీపి, ఓగరు తదితర రుచులతో కూడిన ఉగాది పచ్చడి ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యారులందరికి పంపిణీ చేశారు. ఆనంతరం విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు, పాటలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లావణ్య శ్రీధర్ ఉగాధి, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయ సిబ్బంది నసీమా బేగం, సంది స్రవంతి, కావ్య, మమత, శ్వేత, వాసీమా, శృతి, హరిక, సుప్రజ, అనుషా, శ్రావణీ, మాధవీ, రజిత, పీఈటీ అశోక్, పోషకులు పాల్గొన్నారు.

## చీరల పంపిణీ చేసిన పోతరవేని క్రాంతి



**మంథని, (జనంసాక్షి) :** తెలుగు నామ సంవత్సరం అయిన ఉగాది పండుగను పురస్కరించుకొని మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట్‌కు చెందిన పోతరవేని క్రాంతి కుమార్ తమ బోయిన్ పేట్ మహిళా మూర్తులను తమ ఇంటి ఆడబిడ్డలుగా భావించి దాదాపు 800 వందల చీరలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోతరవేని క్రాంతి మాట్లాడుతూ.. తమ బోయిన్ పేట్‌కి చెందిన నా ఆడబిడ్డలందరికి ఉగాది పండగ సందర్భంగా ఈ నూతన సంవత్సరం రోజు నుండి ప్రతి ఇంట్లో మంచి జరగాలని ఈరోజు చీరలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరూ క్రాంతి కుమార్ చేస్తున్న నిస్వార్థ సేవలకు గాను ఆశీర్వదించి అభినందించారు.

## విశ్వావసు నామ సంవత్సరంలో విజయాలే వరించాలి

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** శ్రీ విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సరంలో ప్రజలందరికి విజయాలే వరించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆకాంక్షించారు. ఉగాది పర్వదినం సందర్భంగా మంథని పట్టణంలోని రాజగృహాలో హిందు, ముస్లిం, క్రైస్తవ సోదరులతో ఉగాది వేడుకలను జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ దంపతులు షడ్రుచుల ఉగాది పచ్చడిని అందరికి అందజేశారు. ఆనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. ఉగాది షడ్రుచుల పచ్చడి మాదిరిగా అన్ని కులాలు, మతాల ప్రజలకు కలిసిమెలసి జీవిస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని ఆయన కోరారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో మంథని నియోజకవర్గం ప్రజలందరికీ మంచే జరగాలని దేవుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని రైతులకు సరిపడా సాగునీరు అంది పంటలు సంవృద్ధిగా పండేలా భగవంతుడి సాకారం అందాలన్నారు. ఈ సందర్బంగా నియోజకవర్గ ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# వివిధ గనులపై ఉగాది వేడుకలు






**యైటీంక్లయిన్ కాలనీ మార్చి 30 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియా ఓసీపీ-1 సైట్ కార్యాలయం ఆవరణలోని మైసమ్మ ఆలయంలో ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాధి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి కాందూరి శ్రీనివాసచార్యులు అమ్మవారికి పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఉద్యోగులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి ఉగాధి పచ్చడితోపాటు భక్షాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, నాయకులు మాట్లాడుతూ...ఈ సంవత్సరం ఉద్యోగులందరూ రక్షణతో పనిచేసి అధిక ఉత్పత్తిసాధించి, వారి వారి కుటుంబ సభ్యులతో పాటు అందరూ బాగుండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ జే.రాజశేఖర్, ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతియాదవ్, ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రెటరీ గునిగంటి వెంకటస్వామి, ఏఐటియూసి పిట్ సెక్రెటరీ దుగ్యాల తిరుపతిరావు, నాయకులు మాడుగుల ప్రభాకర్ రెడ్డి, బొడిగం మల్లారెడ్డి, అల్లం తిరుపతి, గంధం శ్రీనివాస్, రవికుమార్, సత్యనారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు. ఆర్జీ-2 ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా ఐఎన్‌టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం ఓసిఎ-3 ఫిట్ సెక్రెటరీ కొంగర రవీందర్ అధ్యక్షతన వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ కృషి భవన్ వద్ద ఉగాది పచ్చడితో పాటు, సుమారు 500 మంది కార్మికులకు బూరెలను అందజేశారు. ముందుగా కృషి భవన్‌లో గల దుర్గామాత ఆలయంలో పూజలను నిర్వహించి మాట్లాడారు. ఈ నూతన సంవత్సరంలో సింగరేణి కార్మిక వర్గ కుటుంబాలన్నీ సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన దుర్గామాతకు మొక్కులు చెల్లించుకోవడం జరిగిందన్నారు. ఓసిపి-3 మేనేజర్ మేనేజర్ భరత్ కుమార్‌తో పాటు పలువురు అధికారులు సైతం ఉగాది వేడుకలకు హాజరై ఉగాది పచ్చడిని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు ఎం.డి అక్రమ్, కొత్త సత్యనారాయణ రెడ్డి, ఐరెడ్డి సంపత్ రెడ్డి, సాలిగామ మల్లేశ్, తోకల సమ్మయ్య, యెల్లబోయిన మల్లికార్జున్, కర్క శ్రీనివాస్ రెడ్డి, ఐట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

- ఏరియా జీఎం బండి వెంకటయ్య
- జిఎం కార్యాలయంనందు ఘనంగా ఉగాది పండగ వేడుకలు



**యైటీంక్లయిన్ కాలనీ మార్చి 30 (జనంసాక్షి) :** ఉగాది నూతన సంవత్సరంలో డివిజన్ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని ఏరియా జీఎం బండి వెంకటయ్య కోరారు. ఆర్జీ-2 ఏరియా జిఎం కార్యాలయం నందు ఘనంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర పండగ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ఉత్సవ వేడుకలను ప్రారంభించి ఉగాధి పచ్చడి, బక్షాలను ఉద్యోగులకు అందజేసి మాట్లాడారు. శేడ్రుషుల సంఘమమైన తెలుగు వారి మొదటి పండుగ, ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు సదా సంతోషాన్ని, అభివృద్ధినీ ప్రసాదించాలని, ఈ సంవత్సరంలో ఆర్జీ-2 ఏరియా ఇప్పటివరకు 98శాతంతో ఉత్పత్తి సాధించిందని, రాబోయే రోజుల్లో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాదించాలని కోరారు. ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు, యునియాన్ ప్రతినిధులకు అధికారులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం పంపించిన ఉగాది, రంజన్ పండుగల సందేశాన్ని ఉద్యోగులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, వీకేపీ గని ప్రాజెక్టు అధికారి ఏ. నెహ్రూ, ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, ఐఇడి డిజిఎం మురళీకృష్ణ, పర్సనల్ డిజిఎం ఎస్.అనిల్ కుమార్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, ఫైనాన్స్ డీజిఎం వెంకటరామచంద్ర, బేస్ వర్క్‌షాప్ ఇంచార్జ్ విజయ్ కుమార్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, పర్చేజ్ అధికారి పండరీనాధ్, సివిల్ ఇఇ వినయ్ సాగర్, నాయకులు బీ. అన్నారావు, అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆదివరాహ స్వామి సన్నిధిలో ఉగాది ఉత్సవాలు

- పోటెత్తిన భక్తజనం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరాహ స్వామి సన్నిధిలో ఆదివారం ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జూలపల్లి మాజీ ఎంపీటీసీ ముత్యాల దామోదర్‌తో పాటు అధికార పార్టీ నాయకులు ఆది వరాహ స్వామి దర్శనానికి వచ్చిన అశేష భక్త జనానికి ఇబ్బందులు కలగకుండా దగ్గరుండి పనులను ఆలయ ఈవో కాంత రెడ్డి, సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ఉదయం నుండి భక్తులు భారీ ఎత్తున హాజరై పూజలు నిర్వహించారు. నూతన వాహనదారులు, వాహనాలను పూజలు చేస్తున్నారు. ఆది వరహా స్వామి సన్నిధిలో ఆలయ ఆచార్యులు కలకుంట్ల వరప్రసాద్ ఉగాది పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. కమాన్ పూర్ పిరమిడ్ వారు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. భారీ ఎత్తున ప్రజలు భక్తులు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాదరావు, ఎస్ఐలు కొట్టే ప్రసాదరావు, రవళి, ఏఎస్ఐ బాలాజీలు బందోబస్తు నిర్వహించారు. మంథని సివిల్ జడ్జి ఎం. స్వాతి గౌడ్ దంపతులు, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, ఎం సుధాకర్ రావు, ప్రముఖ యూట్యూబ్ వర్షిని, పలువురు ప్రముఖులు, ముఖ్య నేతలతో పాటు సుమారు 20 వేలకు పైగా భక్తులు ఆది వరాహ స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పీపీ ఇనగంటి ప్రేమలత జగన్నాధ రావు, ఇనగంటి రామారావు ,కిషన్ రెడ్డి, అంబీరు శ్రీనివాస్, ఆడపు రమేష్, బొల్లపల్లి శంకర్ గౌడ్, శవ శంకర్, గొల్లపల్లి లక్ష్మయ్య గౌడ్, జంగిలి కుమార్,మల్యాల మహేష్ పాల్గొన్నారు.



# సుందిల్ల లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి ఉగాది శోభ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం సుందిల్ల గ్రామం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఆదివారం ఉగాది పర్వదినాన విశ్వసునామ సంవత్సరం లోకి అడుగు పెడుతున్న సందర్భంగా సాక్షాత్తూ స్వయంభువుడిగా వెలిసిన స్వామి వారు యోగానంద రూపంలో దక్షణాది ముఖస్తుడిగా దర్శనమిచ్చి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారు దేవుడిగా అత్యంత పేరు ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్త జన సంద్రోహంగ కిక్కిరిసిపోయింది. మంథని నియోజకవర్గంలో పాటు పోరుగు నియోజకవర్గాల గ్రామాల, పట్టణాల నుండి భక్తులు మునుపెన్నడూ లేనివిధంగా తరలివచ్చి తమ కోరికలు తీర్చాలంటూ మొక్కులు చెల్లించుకొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రాజ్ కుమార్ మాటాడుతూ. భక్తుల రద్దీ దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్‌లో ఎటువంటి తోపులాటలు మరియు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామని అన్నారు. అలాగే గోదావరిఖనికి చెందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి సేవ సమితి మహిళా సభ్యులు తరలివచ్చి సేవలందించారు. సేవా దృక్పథంతో వచ్చిన సేవా సమితి సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉగాది పర్వదినాన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రామగుండం టూ టౌన్ పోలీస్ స్టేషన్ సి.ఐ ప్రసాద్ రావు,పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వర్షాలు సమృద్ధిగా పడాలి పంటలు బాగా పండాలి

- ఉగాది పర్వదినాన సాగుబాటు చేసిన మంత్రి శ్రీధర్ బాబు





**మంథని, (జనంసాక్షి) :** వర్షాలు సమృద్ధిగా పడాలి.. పంటలు బాగా పండి ప్రజలంతా పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఈ విశ్వ వసు నామ సంవత్సరం అందరికీ శుభం చేకూరాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. ఉగాది పండుగ పురస్కరించుకొని ఆదివారం మంథని నియోజక వర్గం పరిధిలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేకంగా పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ధన్వాడ గ్రామంలో ఎడ్లకు పూజలు నిర్వహించి, వ్యవసాయ క్షేత్రంలో సాగుబాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# గోపాల్పేట్ నల్లపోచమ్మ ఆలయం వద్ద ఎడ్ల బండి ప్రదర్శన





**నాగిరెడ్డిపేట్,మార్చి 30 (జనంసాక్షి) :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని నల్లపోచమ్మ ఆలయం వద్ద మొదటి రోజు ఎడ్ల బండి ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి సంవత్సరం నల్లపోచమ్మ ఆలయం వద్ద మూడు రోజులపాటు జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతుంది. మండల కేంద్రం చుట్టు ప్రక్కల గ్రామాలైనటువంటి పోచారం, వదల్పర్తి,మాల్తుమ్మెద,గోలి లింగాల,చినుర్,వాడి, నాగిరెడ్డిపేట,గోపాల్పేట్, బంజారా తండా,లింగంపల్లి గ్రామాల నుండి పెద్ద ఎత్తున ఎడ్లబండ్లలను అందంగా తయారు చేసుకొని తీసుకొచ్చి ఆలయం చుట్టూ ఐదుసార్లు తెంపినారు. ఆ గ్రామాల,మండల కేంద్రం యువకులు ఎడ్ల బండి ప్రదర్శనలో నువ్వా నేనా అన్నట్టు పాల్గొన్నారు. మండల కేంద్రం మీదిగా నేషనల్ హైవే రోడ్డు పనులు జరుగుతున్నప్పటికీ జాతర పెద్ద ఎత్తున జరుగుతుందో లేదో అనుకున్నారు. కానీ దానికి భిన్నంగా వేల సంఖ్యలో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి జాతర,ఎడ్ల బండి ప్రదర్శనను తిలకించారు. ఎడ్ల బండి ప్రదర్శన ప్రధాన రహదారి నుండి నల్లపోచమ్మ ఆలయం చుట్టూ ఐదుసార్లు తిరిగాయి. స్థానిక ఎస్సై మల్లారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు చేపట్టారు. మండల ప్రజలే కాకుండా దూర ప్రాంతాల నుండి భక్తులు నల్ల పోచమ్మ ఆలయం వద్దకు పోటెత్తారు. వివిధ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఎడ్ల బండి ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. మూడు రోజులపాటు నాగిరెడ్డిపేట మండల కేంద్రం సందడితో మారుమోగిపోతుంది. భక్తులు,ప్రజలు నల్ల పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు అర్చనలు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# గాంధారి హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుర్నాపల్లి యువకులకు క్రికెట్ టోర్నమెంట్





**ఎడపల్లి, మార్చి 30 (జనంసాక్షి) :** గ్రామంలోని యువకులను ఏకతాటిపై తీసుకుని రావడంతో పాటు వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే యువకులకు క్రికెట్ టోర్నమెంటును నిర్వహించడం జరిగిందని కుర్నాపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాంధారి హన్మంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామ శివారులోని ముత్తకుంట క్రీడా మైదానంలో గ్రామ యువకులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. గ్రామానికి చెందిన యువకులు మొత్తం 6 జట్లుగా ఏర్పడి టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాంధారి హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండడంతో పాటు వారికి క్రీడలపై మక్కువ పెంచే విధంగా ఈ టోర్నమెంట్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఐపీఎల్ మాదిరిగానే కేపీఎల్ క్రికెట్ టోర్నమెంటును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంటులో పాల్గొన్న యువకులతో పాటు టోర్నమెంటు నిర్వహించేందుకు కృషి చేసిన కుర్నాపల్లి గ్రామస్తులకు సహకరించిన ముత్తకుంట గ్రామస్తులకు ఈ సందర్భంగా గాంధారి హనుమంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజాగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్, మాజీ ఎంపీటీసీ పరిగె అనిత సాయిలు, సహకార సంఘం వైస్ ఛైర్మెన్ అనీల్ రెడ్డి, డైరెక్టర్లు పరశురాం గౌడ్, పరిగె సుమన్, కృష్ణ రెడ్డి, గ్రామస్తులు ఎల్కి రవి, సంతోష్ రెడ్డి, గంగాధర్, మహేష్ గౌడ్, నగేష్ గౌడ్, దిలీప్ గౌడ్, సత్యాగౌడ్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎజాజ్‌తో పాటు గ్రామస్తులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా, ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యువకులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆశా కార్యకర్తలు వైద్య సేవలు అందించే ఏర్పాటు సైతం చేశారు. అనంతరం విజేతలకు మెమొంటోలతో పాటు నగదు సైతం అందించడం జరిగింది.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆదాయం రూ. 2 లక్షల 9వేలు



**ఎడపల్లి, మార్చి 30 (జనంసాక్షి) :** అమావాస్య శనివారాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో భాగంగా లక్ష్మీ నరసింహస్వామి ఆలయంకు రెండు లక్షల 9వేల 310 రూపాయల బోనస్ ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి నాయకం రాములు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో హుండీ ఆదాయం 52 వేలు రాగా మిగతా ఆదాయం ఇతర మార్గాల ద్వారా వచ్చిందని ఆయన వివరించారు. కార్యక్రమం విజయవంతంలో సహకరించిన పోలీసు, రెవెన్యూ, గ్రామస్తులు ప్రజాప్రతినిధులకు, కార్య నిర్వహణ అధికారి నాయకం రాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎడపల్లిలో ఉగాది వేడుకలు



**ఎడపల్లి, మార్చి 30 (జనంసాక్షి) :** ఎడపల్లి మండల కేంద్రంలోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ హిందువాహిని ఆధ్వర్యం లో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉగాది వేడుకల్లో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్), జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, యువమోర్చా అధ్యక్షులు మోస్రా సాయికుమార్, బూతు అధ్యక్షులు కంజరి ప్రదీప్ కుమార్, కటకం అరుణ్, ఆర్ఎస్ఎస్ ప్రభారి ప్రవీణ్ కుమార్, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మారుతి మందిరంలో ఉగాది వేడుకలు



**బోధన్, మార్చి 30 (జనంసాక్షి) :** నూతన సంవత్సరం విశ్వవసునామ సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం మారుతి మందిరంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆంజనేయ భక్తుల చేత ఉగాది పచ్చడి భక్తులకు వితరణ చేశారు. స్వామివారికి ప్రత్యేక ద్రాక్షల చేత ద్రాక్ష పండ్ల చేత అలంకరణ నిర్వహించడం జరిగింది. ఈ ద్రాక్ష పళ్ళ దాతలు హనుమాన్ ముఖ్యమైన భక్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజ్, ఆలయ కమిటీ చైర్మన్ గుండేడి శంకర్, బోదు శేఖర్, హనుమాన్ భక్తులు, గురుస్వాములు చందు గురుస్వామి, కన్నయ్య, విజయ గురుస్వామి, రాజు గురుస్వామి హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## బాజాపా కార్యాలయంలో పంచాంగ శ్రవణం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 30 (జనంసాక్షి) :** వేములవాడ భాజపా పార్టీ కార్యాలయంలో ఆదివారము ఉగాది సందర్భంగా ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో పంచాంగం శ్రవణం మరియు మహిళాలకు ఉగాది పురస్కారాలు అందజేసారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపేల్లి శ్రీధర్‌ను పార్టీ సీనియర్ నాయకులను కార్యకర్తలను సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ తీపి చేదుల కలయిక షడ్రుచుల గుర్తుగా ఉగాది వేడుకలను జరుపుకోవడం జరిగిందన్నారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ప్రకృతిలో మార్పుతో కూడుకున్న నూతన సంవత్సరంలో వేములవాడ ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని అందరూ సుభిక్షంగా ఉండాలని పంటలు వర్షాలు సమృద్ధిగా కురవాలన్నారు. అనంతరం ప్రధాని మోదీ మన్‌కి బాత్ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్, రాజకుమార్, శ్రీకాంత్, సంతి మహేష్,హన్మండ్లు, గుడిసె మనోజ్, బోనాల శివ,మహిళలు పాల్గొన్నారు.

## పెగడాపల్లి ఆమ్దాపూర్ గ్రామాలలో జడ కొప్పులాట



**బోధన్, మార్చి 30 (జనంసాక్షి) :** ఉగాది పండుగను పురస్కరించుకొని బోధన్ మండలంలోని పెగడాపల్లి, ఆమ్దాపూర్ గ్రామాలలో జడ కొప్పులాటను ఘనంగా నిర్వహించారు. ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రతి ఏడాది గ్రామంలోని కళాకారులు తాడుతో బృందంగా ఏర్పడి జడ కొప్పుగా వేసే ఆనవాయితీనీ కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పాటలు పాడుతూ జడ కొప్పును వేస్తారు. జడ కొప్పులాటను గ్రామస్తులు ఎంతో ఆసక్తిగా తిలకించారు.

## ఏరువాక కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 30 (జనంసాక్షి) :** విశ్వవసు నామ సంవత్సరం తెలుగు కొత్త పండుగ సందర్భంగా ఆదివారము వేములవాడలోని మహాలక్ష్మి వీధిలో రైతులు ఎడ్లకు నాగలికి పూలమాలలు వేసి పూజలు చేసి ఏరువాక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ రైతులు శుభదినముగా పంటలు సమృద్ధిగా పండాలని రైతు చల్లంగా ఉంటేనే రాజ్యము బాగుంటుందన్నారు. రైతులకు సకాలంలో వర్షాలు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోట రాజు, అంబాటి చందు, కొండ శేఖర్, శీను, పల్లి శేఖర్, కూన రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 30 (జనంసాక్షి) :** హరిహర క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నుండి శ్రీ రామనవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం నుండి ఏప్రిల్ ఆరు వరకు వసంత నవరాత్రుల ఉత్సవాలు ఆలయంలో జరగనున్నాయి. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో స్వస్తి పుణ్యాహవాచనంతో ఉత్సవాలు ప్రారంభించారు. ఉదయం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పంచోపనిషత్ ద్వారా అభిషేకములు వేదమంత్రాలతో నిర్వహించారు. ఉగాది పర్వదినం సందర్భంగా అద్దాల మండపంలో పంచాంగ పూజను ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం ఓపెన్ స్లాబ్‌లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. 8 రోజులపాటు ప్రతిరోజు శ్రీ స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పంచోపనిషద్ ద్వారాభిషేకాన్ని ఆలయ అర్చకులు వేద మంత్రాలతో నిర్వహించనున్నారు. వచ్చేనెల 6 న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కోసం ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## గ్రామాలలో ఘనంగా ఉగాది వేడుకలు

- అలరించిన కోలాట కార్యక్రమం







**పెద్ద కొడప్గల్,(జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం ఉగాది పండుగ పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాటేపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం వద్ద ముదిరాజ్ సోదరులు జెండాను ఎగరవేశారు. కాస్లాబాద్ గ్రామంలో హనుమాన్ మందిర్ ఆవరణలో పంచాంగం శ్రవణం చేశారు. బేగంపూర్ గ్రామంలో హనుమాన్ మందిర్ వద్ద కోలాటం వేశారు. గ్రామస్తులు కోలాటాన్ని ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో సాయిలు, హన్మండ్లు, మొగులయ్య, పెంటయ్య, బాలరాజు, శంకర్, రమేష్, పండరి, జైపాల్, జగన్, తదితరులు ఉన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**రుద్రంగి, మార్చి 30(జనంసాక్షి) :** రుద్రంగి మండల కేంద్రంలో గల శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సంఘ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఉగాది సందర్భంగా సంఘ సభ్యులు అందరూ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా మీసాల మల్లేశం కార్యవర్గ సభ్యులు నంద్యాడపు తిరుపతి, నంద్యాడపు సాయిరెడ్డి, నంద్యాడపు అంజయ్య, ఆకుల నర్సయ్య (పెద్దన్న)లు ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ పురభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

## ఉగాది సందర్భంగా రైతుల సాగుబడి



వేములవాడ (జనంసాక్షి): ఉగాది పండగ విశ్వ వసు నామ సంవత్సరం తెలుగు కొత్త పండుగ సందర్భంగా వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో రైతులు ఎడ్లకు, వ్యవసాయ పనిముట్లకు పూజలు చేసి ఏరువాక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ తెలుగు ఉగాది పండుగ రైతులకు శుభదినముగా భావిస్తురాన్నారు. పంటలు సమృద్ధిగా పండాలని రైతు చల్లగా ఉండాలని రైతు బాగుంటేనే రాజ్యము బాగుంటుందని రైతు పండించిన పంటనే ప్రతి ఒక్కరు తింటారని శ్రీ రాజారాజేశ్వర స్వామి ఆశీస్సులు రైతులకు ఉండాలని సకాలంలో వర్షాలు పడి పంటల సమృద్ధిగా పండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తోట రాజు, అంబాటి చందు, కొండ శేఖర్, శీను, పల్లి శేఖర్, కూన రాజశేఖర్, పిట్టల బాబు ,అన్నారపూ అంజయ్య తో పాటు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ను చంపినవారిని కఠినంగా శిక్షించాలి



**నాగిరెడ్డిపేట్,మార్చి,30 (జనంసాక్షి) :** గత ఆరు రోజుల క్రితం రాజమండ్రి పట్టణంలో పాస్టర్ ప్రవీణ్ను చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలని మండలంలోని జప్తి జాన్కంపల్లి గ్రామంలో హొసన్న మందిరం పాస్టర్ రవి ఆధ్వర్యంలో శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కొంతకాలం నుండి భారతదేశంలో స్వేచ్ఛా స్వతంత్రాలకు కొంతమంది అవరోధం కలిగిస్తున్నారని,అలాంటి వారి వలన లౌకిక భారతదేశ ప్రతిష్ట దెబ్బతింటుందని ప్రభుత్వం ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నవారిని కఠినంగా శిక్షించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జాప్తి జాన్కంపల్లి సంఘ విశ్వాసులు,అందరు కలిసి గ్రామంలో వీధుల గుండా కొవ్వొత్తులతో ర్యాలీ తీసినారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయించి అందుబాటులోకి తేవాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 30 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రానికి సమీపంలో గల గంగమ్మ బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయించి బ్రిడ్జిని అందుబాటులోకి తేవాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ఆదివారం వినతి పత్రం అందజేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు రామారెడ్డి గంగమ్మ వాగు నిర్మాణ పనులను గత ప్రభుత్వము మంజూరు చేయడం జరిగినదని, నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వము చేసిన పనులకు నిధులు కేటాయించకపోగా కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేకపోవడం వలన పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడం జరిగినదని, కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఈ మార్గము గుండా 15 గ్రామాల ప్రజలు వెళ్లేందుకు ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని, రాబోయే వర్షాకాల సీజన్లలో చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నందున దయచేసి వెంటనే నిధులను కేటాయించి బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, లేని ఎడల రాబోయే రోజులలో పెద్ద మొత్తంలో రోడ్డు నిర్బంధం చేసి ధర్నా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగేల శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండలప్రధాన కార్యదర్శి మైపాల్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కడెం శ్రీకాంత్ పాల్గొనడం జరిగినది.

## దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి

- పార్లమెంట్ లో బీసీ చట్టాన్ని ఆమోదింపచేసి షెడ్యూల్ 9లో చేర్చాలి
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలో ఏప్రిల్ రెండవ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్లో నిర్వహించే బీసీల పోరు గర్జన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోనే బీసీల సంక్షేమం కోసం కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం కులగనన నిర్వహించి రాష్ట్రంలో బిసిల రిజర్వేషన్లు పెంపు పై ముందడుగు వేశారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన ద్వారా బీసీల జనాభా 56.37 శాతం ఉందని లెక్క తేర్చడం జరిగిందని తెలిపారు. దేశవ్యాప్తంగా దేశ సంపద అన్ని వర్గాల ప్రజలకు అందాలని దృఢ సంకల్పంతో రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర నిర్వహించారని అనాడు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలపడం జరిగిందని ఇట్లాంటి చారిత్రాత్మక సమయంలో అందులో భాగస్వామ్యం కావడం చాలా సంతోషకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ ల లెక్క తీయదు రాష్ట్రాలు చేసిన లెక్కలకు ఆమోదం తెలుపదని అన్నారు.. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీల చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదింపచేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరు గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.